ఉరి వేసుకొని మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య

కొల్చారం, అక్టోబర్10 ప్రభాతవార్త: ఉరి వేసుకొని మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందిన సంఘటన పోతిరెడ్డిపల్లిలో సోమవారం చోటుచేసుకుంది. కొల్చారం ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం పోతిరెడ్డి పల్లికి చెందిన సంపంగి అంజయ్య (45) తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి హైదరాబాద్‌లోని గాగి ల్లాపూర్‌లో నివాసం ఉంటూకూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. మృతుడు అంజయ్య గత సంవ త్సరం నుండి మతిస్థిమితం లేకుండా పిచ్చి పిచ్చిగా ప్రవరిస్తున్నాడు. అయితే దసరా పండుగకు కుటుం బంతో కలిసి పోతిరెడ్డిపల్లికి వచ్చారు. ఈ నెల 9న ఉదయం 10 గంటల సమయంలో మృతుడు అంజయ్య గాగిల్లాపూర్‌కు వెళ్తున్నానని చెప్పి వెళ్లాడు. తరువాత మృతుని భార్య, పిల్లలు వెళ్లి చూడగా అక్కడికి రాలేదని తెలిసింది. అంజయ్య గ్రామ శివారులోని బుక్క నాగభూషణం వ్యవసాయ పొలం ప్రక్కన గల అడవిలో కానుగ చెట్టుకు షర్ట్ సహాయంతో ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీని వాస్‌గౌడ్ తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

ఈక్విటీ గ్రాంగ్, కెడ్రిట్ గ్యారెంటీ పథకాలపై అవగాహన

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 10, ప్రభాతవార్త: స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కంసోటియం (ఎస్ ఎఫ్ఏసి) సహకారముతో ఏఎఫ్‌సి ఆధ్వర్యంలో ఈక్విటీ గ్రాంగ్, కెడ్రిట్ గ్యారెంటీ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని మల్కాపూర్ రైతు వేదికలో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రైతులు, ఉత్పత్తి దారులతో మా ట్లా డారు. జిల్లాలో రైతు ఉత్పత్తి దారులు, కంపెనీలు సుస్థిరంగా ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే బోర్డు ఆఫ్ డొరెక్టర్స్, రైతులందరికీ వ్యావసాయములో సాంకేతిక శాస్త్రీయ పరిజ్ఞానంపై అవగాహనతో పాటు ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చే పథకాలపై కూడా అవగాహన అవసరమని చెప్పారు. అనంతరం జిల్లా నాబార్డ్ డిడిఎం కృష్ణతేజ మాట్లాడుతూ జిల్లాలోని పీఓడిఎఫ్ క్రింద ఏర్పాటు కాబడ్డ రైతు ఉత్పత్తిదా రుల కంపెనీల వివరాలు అవిపొందినా లబ్ధి వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా వ్యవసా య అధికారి నరిసింహ్మారావు మాట్లాడారు. ఏఎఫ్‌సి నుండి ప్రసన్న పాడి, రిసోర్స్ పర్సన్ ఎస్ నాగ బ్రహ్మచారి, సీఉద్యానశాఖ అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ గోపాలరెడ్డి పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్

అవార్డుల కోసం గ్రామ పంచాయతీలు

పోటీలో పాల్గొనాలి

జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : నేషనల్ పంచాయతీ అవార్డుల కోసం జిల్లాలో ని అన్ని గ్రామ పంచాయతీలు పోటీలో పాల్గొనాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ అన్నారు. నేషనల్ పంచాయతీ అవార్డు కోసం గ్రామ పంచా యతీల నుంచి దరఖాస్త చేసుకోవడంపై మండల స్థాయి అధికారులకు సోమ వారం కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామీణ అభివృద్ధిశాఖ అధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అవార్డులు, ప్రశంసలు సమర్థవంతంగా పని చేయడానికి ఎంతో ప్రోత్సాహం అందిస్తాయ న్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పాపర్టీ ఫ్రీ అండ్ లైవ్ లీ హుడ్స్ పంచాయతీ, హెల్తీ పంచాయతీ, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీ, వాటర్ సఫిసియంట్ పంచాయతీ, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీ, సెల్ఫ్ సఫీసియంట్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్ పంచాయతీ, సోషల్లీ సెక్యూర్డ్ పంచాయతీ, ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ 9 థీమ్‌లను ప్రామాణికంగా తీసుకున్నారని తెలిపారు. జిల్లాలో ప్రతి గ్రామం ఎదో ఒక థీమ్‌లో అప్లై చేయాలన్నారు. ప్రతి మండల్ అన్ని థీమ్స్‌లలో అప్లై చేయా లన్నారు. థీమ్స్ వైస్ డేటా లిస్టు పెట్టుకొని నింపాలని ప్రతి హార్డ్ కాపీపై పంచా యతీ కార్యదర్శి, ఎంపిడిఓ, ఎంపివో సంతకంతో శుక్రవారంలోపు కలెక్టరేట్‌కు అందించాలన్నారు. ఎంపిడిఓలు, ఎంపిఓలు అన్ని శాఖల నుఎంచి డేటా తప్పని సరిగా తెప్పించుకోవాలన్నారు. ప్రతి థిమ్‌లో టాప్-3 గ్రామాలు ఏమున్నాయని విషయాలను అందించాలని అధికారులను అదేశించారు. డేటాను అత్యంత నిబ్ధద్ధ తతో పారదర్శకంగా ప్రశ్నలకు సమాధానము ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డిఆర్డీఓ గోపాల్‌రావు, డిపిఓ దేవకీదేవి, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములను పరిశీలించిన అటవిశాఖ అధికారి

వడ్డేపల్లిలో పోడు భూములను పరిశీలిస్తున్న అధికారులు

రాయపోల్,అక్టోబర్ 10 ప్రభాతవార్త : పోడు భూముల సమస్యలను పరిష్కరిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా అటవిశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో గతంలో పోడు భూములపై రైతులు దరఖాస్తు చేసుకోగా సోమవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వడ్డేపల్లి గ్రామ పంచాయతీ పరిధి లో 75 మంది రైతులు పోడు భూములపై దరఖాస్తులు చేసుకున్నారని తెలి పారు. అట్టి భూముల వివరాలు, ఎవరికి ఎంత భూమి, ఎవరూ కబ్జాలో ఉన్నా రు.. తదితర వివరాలను సేకరించి పై అధికారులకు నివేదికలు పంపుతామని తెలిపారు. ఆయన వెంట సెక్షన్ అధికారి హైమద్ హుస్సేన్, గ్రామ సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్, గ్రామ సెక్రటరీ రాధ తదితరులు ఉన్నారు.

కిషన్‌నగర్ మహిళ అవయవదానం పట్ల హర్షం

హుస్నాబాద్,అక్టోబర్,10ప్రభాతవార్త : హుస్నాబాద్ మండలం కిషన్‌నగర్ గ్రామానికి చెందిన మహిళ బతుకమ్మ పండుగ రోజున ఆడుకుని ఇంటికి తిరిగి వస్తున్న నేపథ్యంలో ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. దీంతో గ్రామానికి చెందిన పోచవేణి కొమురవ్వ అనే మహిళలను వరంగల్‌లోని ఒక ప్రైవేట్ ఆసు పత్రిలో చేర్చి చికిత్సలు జరిపిస్తున్న క్రమంలో ఆ మహిళ బ్రెన్‌డెడ్ అయిన విష యాన్ని వైద్యులు గుర్తించి కుటుంబీకులకు తెలియచేయడంతో భర్త కొమురయ్య అవయవదానానికి అంగీకరించడంతో సదరు మహిళను హుటాహుటిన హైదరా బాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు పలువురు అవయవదానం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా

టిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్

పటాన్‌చెరువు, అక్టోబరు 10, ప్రభాతవార్త: కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని టిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపిపి అధ్యక్షులు యాదగిరి యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని పాశమైలారం పారిశ్రామికవా డలో గల మహాదేవ్ ప్రొఫైల్స్ ప్రయివేట్ లిమిటెడ్ పరిశ్రమలో సోమవారం తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం జండాను ఆవిష్కరణ కార్యక్రమానికి యాదగిరి యాదవ్, నియోజకవర్గ ఆటో యూనియన్ అధ్యక్షులు గూడెం మధు సూదన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై జండాను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్‌రెడ్డిలు మాట్లాడుతూ కార్మికులకు పక్షపాతి పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మద్దతుతో కార్మికులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్ర మంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, ప్రధాన కార్యదర్శి మహేందర్‌సింగ్, ప్రతినిధులు అజిత్ కుమార్, జైనుద్దీన్ అలీ, జితేంద్ర తివారి, శంశుద్దీన్, కార్మికులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ కెవి జండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజావాణి ఫిర్యాదులను

తక్షణం పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధి కారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసు కొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. భూ సంబం ధిత సమస్యలు, రెండు పడక గదుల ఇల్లు, అసరా పెన్ష న్లు, ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ 38 ఫిర్యాదు లు వచ్చినట్లు అయన తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖ జిల్లా అధికారులకు అం దజేసి తక్షణ పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ముజామిల్‌ఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్వో చెన్న య్య, వివిధశాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరు లు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను తనిఖీ

కొండపాక మండల కేంద్రం సమీపంలోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సోమ వారం తనిఖీ చేశారు. మొదట ప్రజాప్రతినిధులు, రెవె న్యూ అధికారులు, పోలీసుల సమక్షంలో గోదాం ద్వారం కు గల తాళం సీల్, తాళాన్ని తీసి షటర్సు తెరిచారు. మూడు నెలలకోసారి తెరిచి మూసివేయాలన్నారు. గో దాం లోపల పైకప్పు బాగుందా వానకి నీరు కారుతుం దా లోపలికి క్రిమి కీటకాలు, ఎలుకలు,పాములు రాకుం డా చర్యలు తీసుకోవడంతో పాట లోపల శుభ్రంగా ఉం చాలన్నారు. ఎన్నికల సామాగ్రి భద్రతన పర్యవేక్షించేం దుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల గోదా మును తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. గోదాం చు ట్టూ సీసీ కెమెరా పనితీరును ఎలా ఉన్నాయా అని పరిశీ లించినట్లు తెలిపారు. ఈవీఎంల భద్రత చాల ముఖ్య మన్నారు. పూర్తి తనిఖీ తర్వాత అందరి సమక్షంలో షట్టర్సు మూసి తాళం వేసి సీల్ చేసినట్లు తెలిపారు. అయన వెంట ఎలక్షన్ డీటీ శ్రీనివాస్, మండల తహశీ ల్దార్ రామేశ్వర్, పోలీసు అధికారులు, ప్రజాప్రతిని ధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

ప్రజావాణికి ప్రాధాన్యత నివ్వాలి

జిల్లా కలెక్టర్ శరత్

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 10, ప్రభాతవార్త: ప్రజా వాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్‌హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ధరఖాస్తుదారుల నుండి అదనపు కలెక్టర్ల తో కలిసి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణికి వివిధ సమస్యలతో వచ్చిన అర్జీదారుల సమస్యలను పరిష్క రించడంపై సంబంధిత అధికారులు చొరవ చూపాలని సూచించారు. తమ పరిధిలో పరిష్కరించగలిగిన సమస్యలను అప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. తమ పరిధిలో పరిష్కారం కానట్లైతే అట్టి విషయాన్ని అర్జిదారులకు తెలుపాలన్నారు. వచ్చిన అర్జీలన్నింటినీ వెంట వెంటనే పరిష్కరించాలని, జాప్యం చేయరాదని తెలిపారు. ప్రజలు వివిధ సమస్యలపై 28 అర్జీలు అంద జేశారు. త్రి బుల్ ఆర్ వెళ్తున్న గ్రామాల్లో రైతులు భూ ములు కోల్పోయి నష్టపోతున్నారని ప్రజావాణిలో తెలం గాణ జన సమితి అధ్యక్షుడు కోదంరాం తన బృందంతో వచ్చి కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రతినిధులు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అంద జేశారు. ప్రజావాణిలో భూ సమస్యలు, ఫించన్లు, డబు ల్ బెడ్ రూమ్ ఇండ్లు, రుణం మంజూరి, తదితర అంశా లపై అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్ట ర్లు రాజర్షి షా, వీరారెడ్డి, డిఆర్ఓ రాధిక రమణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్న మండలాధికారి సాయిరాం, ఇతర అధికారులు

అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి

మెదక్ అర్బన్, అక్టోబర్10 ప్రభాతవార్త: జిల్లాలోని వివి ధ ప్రాంతాల నుండి వచ్చి తమ సమస్యలను తెలుపు తూ ప్రజలు సమర్పించిన అర్జీలను జిల్లా అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని రజస్వ మండలా ధికారి సాయిరాం అధికారులకు సూచించారు. సోమవా రం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్‌తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత శాఖ అధి కారులకు అందజేస్తూ వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణిలో 47 దరఖాస్తులు రాగా అందులో 43 రెవెన్యూకు సంబం ధించినవి కాగా, మిగతా 4 అర్జీలు వివిధ సమస్యలకు సంబంధించినవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణమూర్తి, మైనారిటీ అధికారి జెం లా, నీటి పారుదల శాఖ ఈఈ శ్రీనవాస్‌రావు, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిరా, అబ్కారీ శాఖ పర్యవేక్షకులు రజాక్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్లు, డిఆర్ఓలు

మంత్రి కేటిఆర్‌ను కలిసిన నీలం మధు

పటాన్‌చెరువు, అక్టోబరు 10, ప్రభాతవార్త: రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వ కుంట్ల తారక రామారావును చిట్కుల్ సర్పంచ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ సోమవారం కలుసుకుని పుష్పగుచ్చం అందించారు. సోమవారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్సీ బండ ప్రకాశ్‌తో కలిసి మంత్రిని మర్యాద పూర్వకంగా కలుసుకుని దసరా పండగ శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ఇటీవల చిట్కుల్‌లో చాకలి ఐలమ్మ క్యాంస విగ్రహ ఆవిష్కరించినందుకు అభినందించినట్లు పేర్కొన్నా రు. సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజలు మెచ్చుకునేలా చేస్తూ ఉండాలని సూ చించినట్లు తెలిపారు. ప్రజా సేవలో ఉన్న వ్యక్తులు ప్రజల అండదండలు ఎప్పు డు ఉంటాయని, అందుకు ప్రజా సేవే లక్ష్యంగా పనులు చేయాలని మంత్రి సూ చించినట్లు నీలం మధు ముదిరాజ్ వివరించారు. కార్యక్రమంలో ఓయూ విద్యార్థి నాయకులు అల్లుడుజగన్, డాక్టర్ గోల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటిఆర్‌ను కలిసిన టిఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్

మెదక్ జిల్లా బహిరంగ సభతో బిజెపి నాయకుల్లో జోష్

నర్సాపూర్‌లో కాషాయం జెండా ఎగుర వేయడం ఖాయం

ఆల్ఇండియా వైశ్య ఫెడరేషన్ సెక్రటరీ కైలాస్ రామ్‌చందర్‌గుప్త

బహిరంగ సభలో పాల్గొన్న బిజెపి జాతీయ నాయకులు, ఆల్ఇం డియా వైశ్య ఫెడరేషన్ సెక్రటరీ కైలాస్ రామ్‌చందర్‌గుప్త (ఫైల్)

నర్సాపూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త: మెదక్ జిల్లాలో బిజెపి పుంజుకుందని అదేవిధంగా నర్సాపూర్‌లో కాషాయం జెండా ఎగుర వేయడం ఖాయమని పేర్కొంటు కమల దళంలో చేరడానికి యువత కధం తొక్కిందని బిజెపి జాతీయ నాయకుడు, ఆల్ఇండియా వైశ్య ఫెడరేషన్ సెక్రటరీ కైలాస్ రామ్‌చందర్‌గుప్త పేర్కొన్నారు. ఈ సం దర్భంగా ఆయన నర్సాపూర్‌లో మాట్లాడుతూ నర్సాపూర్‌లో టిఆర్ ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జడ్పి చైర్ పర్సన్ రాజమణి మురళీయాదవ్‌లతో పాటు టిఆర్ఎస్ నాయకులు బిజెపిలో చేరుతు న్న సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ విజయవంతమయ్యింది. ఈ బహిరంగ సభకుకేంద్ర మంత్రి భూపేందర్‌యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా బిజెపి రాష్ట్ర అధ్య క్షులు బండిసంజయ్‌కుమార్,రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, రాష్ట్ర ఇం చార్జీ తరుణ్‌చుగ్, జాతీయ కార్యదర్శి సత్యకుమార్, చేరికల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునం దన్‌రావు, జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మాజీ మంత్రి బాబు మోహన్‌లు పాల్గొన్నారన్నారు, మెదక్ జిల్లా నుండి ఈ భారీ బహి రంగ సభకు అత్యధికంగా ప్రజలు రావడం సంతోషకరమన్నారు. దీంతో జిల్లాతో పాటు నర్సాపూర్‌లో బిజెపి బలోపేతం అయ్యింద న్నారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు, ఆటంకాలు కలిగించినా ఈ రెండు స్థానాల్లో బిజెపి విజ య ధంకా మోగించిందని గుర్తు చేశారు. అదేవిధంగా నర్సాపూర్‌లో మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ బిజెపిలో చేరినందున నర్సా పూర్‌లో కూడ రానున్న ఎన్నికల్లో బిజెపి జెండాను ఎగురవేస్తామని తెలిపారు. ఈమేరకు బిజెపిలో చేరడానికి యువత ముందుకు వచ్చి బిజెపి పార్టీలో చేరుతున్నారన్నారు. నర్సాపూర్‌లో బిజెపి భారీ బహి రంగ సభసక్సెస్ కావడంతో టిఆర్ఎస్ నేతల్లో గుబులు పట్టుకుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి రాష్ట్రంలో అధిక స్థానాల్లో గెలు పొంది అధికారం చేపట్టనుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. నర్సాపూర్‌లో బిజెపి భారీ బహిరంగ సభను విజయవంతం చేసినందులకుగాను బిజెపి నాయకులకు, కార్యకర్తలు జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా బిజెపి జాతీయ నాయకుడు, ఆల్ఇండియా వైశ్య ఫెడరేషన్ సెక్రటరీ కైలాస్ రామ్‌చందర్ గుప్త ధన్యవాదాలు తెలియ జేశారు.

ప్రభుత్వ బిల్లులపై రభస

- హామీలు.. మాటలు తప్ప చేతలు లేవు

-అన్ని శాఖల్లోనూ సమస్యలే

- మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచుల వెల్లడి

మెదక్, అక్టోబర్10 ప్రభాతవార్త: మాటలు, హామీలు తప్ప చేతలలో లేదని, అధికార పార్టీ అని, నేతలమని పనిచేయబోతున్నామని స ర్పంచులు, ఎంపీటీసీలు అన్నారు. సోమవారం మం డల కేంద్రమైన హవేళిఘనపూర్‌లో ఎంపీపీ నారా యణరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాలలో అన్ని శాఖల్లోనూ అన్ని సమస్యలతో సతమతమవుతున్నాయని సర్పంచులు అన్నారు. గ్రామ సమస్యలతో పాటు ప్రభుత్వ పరం గా బిల్లులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సైతం మమ్మల్ని పట్టించుకోకుండా పనులు చేయాలని ఒత్తిడి తేవడ మే తప్ప బిల్లులు ఇప్పించడంలో విఫలమయ్యారని అన్నారు. ఎంపీడీవో, పంచాయితీ కార్యదర్శులు సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా సమావేశాలు, పనులు చేపడుతున్నారని, గ్రామాలలో సమస్యలు వచ్చినప్పుడు సర్పంచులకు తెలుసని వారు చేతుల దులుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో అనేకమంది రోగాల బారిన పడ్డ వారిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పంపిస్తే పట్టించుకో వడం లేదని, మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్‌ను తొలగించాలని మండల సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మాణం చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం కోసం ట్రాక్టర్లకు డిజీల్ బిల్లులు నడిపించలేక పోతున్నా మన్నారు. మండలంలో ఎక్కువ సమస్యలు రెవె న్యూ సమస్యలేనని, ఒకరి భూమి ఇంకొకరి పేరుపై పడి అనేక ఇబ్బందులు గురవుతున్నారని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామాలలో నెలకొన్ని సమస్యలు వైద్య, విద్య, ఇరిగేషన్, వ్యవ సాయం, విద్యుత్ శాఖ, ఉపాధి హామీ పథకం పలు శాఖల అధికారులు పాల్గొని అన్ని సమస్యలతో కూ డిన మాటలు తప్ప సర్వసభ్య సమావేశంలో లేదని వారు అన్నారు. సమావేశం నిర్వహిస్తుండగా వివిధ గ్రామాల నుండి వచ్చిన వారు ప్రశ్నించడం సభ మర్యాదలు కాలరాస్తున్నారని అన్నారు. ఈ సమా వేశంలో తహశీల్దార్ నవీన్ కుమార్, ఏపీవో రాజ్‌కు మార్, ఎంఈవో నీలకంఠం, ఆయా శాఖల ఏఈలు సల్మాన్, సుధాకర్, ఎంపీటీసీలు కసిరెడ్డి మాణిక యరెడ్డి, జ్యోతి సిద్ధిరెడ్డి, రాజయ్య, మంగ్య, సర్పం చుల ఫోరం మండల అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, సర్పంచులు లక్ష్మీనారాయణ, సుభాష్, దేవాగౌడ్, శ్రీనివాస్, పద్మ, వెంకట్, యామిరెడ్డి, సవిత శ్రీకాంత్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నారాయణరెడ్డి

కనిపించని ఎంఆర్‌పి.. ప్రతి వస్తువుపై విక్రయించే ధరతో పాటు ఎప్పుడు ప్యాకింగ్ చేశారో నిబంధనల ప్రకారం ముద్రించాలి. అయితే బియ్యం బస్తాలపై ఎటువంటివి వివరాలు కనిపించడంలేదు. బియ్యం బస్తా కొనుగోలు చేసిన వినియోగదారులకు బిల్లు కూడా ఎక్కడా ఇవ్వడంలేదనే విమర్శలున్నాయి. నగరంలో వేలల్లో బియ్యం వ్యాపారులు ఉన్నారు. వీరితో పాటు ప్రధానంగా కొందరు బడా వ్యాపారులు బియ్యాన్ని నిల్వచేస్తూ ధరలు పెంచుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే వీటిని నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలున్నాయి.

మరోసారి వరుణుడి ప్రతాపం

జలమయమైన రోడ్లు

నగరాన్ని ముంచెత్తిన వాన ● స్తంభించిన జనజీవనం

హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త : కొన్ని రోజులుగా నగరాన్ని వరుణుడు వదలట్లేదు. సోమవారం మరోసారి తన ప్రతాపాన్ని చూపించాడు. ఉదయం నుంచి అక్కడక్కడ చిన్నపాటి చినుకులు పడుతూ మధ్యాహ్నం ఒక్కసారిగా భారీ వర్షంగా మారింది. దీంతో నగరంలోని పలుచోట్ల రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఉరుములు, మెరుపుల శబ్దం లేకుండా ఉధృతం గా పడడంతో భాగ్యనగరం మరోసారి చిగురుటాకులా వణికిపోయింది. క్షణక్షణం తీవ్రతను పెంచుకుని జడివానగా మారడంతో రోడ్లపై వెళ్తున్న వాహనదారులతోపాటు ఇళ్లలోని ప్రజలు హడలిపోయారు. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రోడ్లు చెరువుల్లా మారిపోయాయి. వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా జిహెచ్ఎంసి సిబ్బంది తీరుపై విమర్శలు వెళ్లువెత్తాయి. రోడ్ల మీద వర్షపు నీళ్లు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతుంటూ జిహెచ్ఎంసి సిబ్బంది ఏమాత్రం పట్టించుకో లేదని పలువురు పేర్కొంటున్నారు. వాన కొనసాగుతూనే ఉండటంతో ట్రాఫిక్‌కు తీవ్రంగా ఇబ్బంది ఎదురైంది. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు ట్రాఫిక్‌లో చిక్కుకుని ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుకున్నారు. వద్దంటే వానలు కురుస్తుండడంతో లోతట్టు ప్రాంతాలు, బస్తీలు తరచూ జలమయమౌతున్నాయి. ఎటు వైపు చూసినా చెరువులను తలపిస్తున్నాయి. దీంతో అనేక చోట్ల రహదారులు జలమయమయ్యాయి. రోడ్లు బాగా దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కోఠి, బేగంబజార్, సుల్తాన్‌బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హైదర్‌గూడ, నారాయణగూడ, లక్డీకాపూల్, ఆర్టీస్ క్రాస్‌రోడ్, ముషీరాబాగ్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, రామ్‌నగర్, దోమలగూడ, బోలక్‌పూర్, కవాడిగూడ, గాంధీనగర్, జవహర్‌నగర్, అమీర్‌పేట్,మైత్రివనం, యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఎస్ఆర్‌నగర్, సనత్‌నగర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పలుప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రాగల మూడు రోజులు కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం తెలిపింది.

లక్కీడ్రా పేరుతో జనాల్ని మోసం చేస్తున్న వ్యక్తుల అరెస్టు

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త : ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీరామ్‌నగర్ లక్కీ ఫంక్షన్ హాల్లో లక్కీ డ్రా పేరుతో జనాల్ని మోసం చేస్తున్న వ్యక్తులను వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ సోమవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా లక్కీ డ్రాను నిర్వహిస్తున్న మహ్మద్ షాకిర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని దగ్గర సుమారుగా 800 కాయిన్స్‌ను దానికి సంబంధించిన యంత్రాంగాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ప్రతి నెల పదో తేదీన డ్రా ఉంటుందని ప్రజలందరినీ పలిపించి ఒకొక్క పేరుతో నెంబర్ కాయిన్స్‌తో డ్రా చేశారని ఎస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం ముందు వరసలో సికింద్రాబాద్

డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

లబ్దిదారులకు పెన్షన్ల గుర్తింపు కార్డులను పంపిణి చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, అక్టోబర్ 10 ప్రభాతవార్త: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో సికింద్రాబాద్ నియోజక వర్గం ముందు వరసలో ఉందని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. తార్నాక డివిజన్ లాలాపేట్ ప్రొ.జయశంకర్ స్టేడియంలో నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డితో కలిసి పించన్ల గుర్తింపు కార్డులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ నియోజక వర్గంలో సుమారు 16వేల మందికి ఆసరా పెంచన్లు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చూస్తున్నామని చెప్పారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలను చేపడుతు న్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి, తహసిల్దార్ మాధవి, తెరాస నాయకులు కిషోర్ కుమార్ గౌడ్, కిరణ్‌కుమార్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సునిల్‌ముదిరాజ్, నాగేశ్వర్‌రావుగౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, క్రిష్ణస్వామి, స్మిత కోటేష్, అమర్ బన్సోడ్, మల్కరి పద్మ, వనజ, విజయతో పాటు పలువురు పాల్గొన్నారు.

అందెశ్రీకి 'సుద్దాల హనుమంతు-జానకమ్మ జాతీయ పురస్కారం

చిక్కడపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త: సుద్దాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'సుద్దాల హనుమంతు-జానకమ్మ జాతీయ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని 15న నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, జాతీయ కవి డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ వివరించారు. ఈ జాతీయ పురస్కారాన్ని లోకకవి డాక్టర్ అందెశ్రీకి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సాయంత్రం జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యే ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ డి.రవీందర్, ప్రజానటులు ఆర్.నారాయణమూర్తి చేతులమీదుగా అందించడం జరుగుతుందన్నారు. విశిష్ట అతిథులుగా ప్రముఖ కవులు రామోజు హరగోపాల్, డాక్టర్ బెల్లి యాదయ్య, హైకోర్టు న్యాయవాది ఎం.విప్లవ్‌కుమార్ తదితరులు పాల్గొంటారన్నారు. స్వాగతగీతాన్ని రచ్చ భారతి ఆలపిస్తారని, కార్యక్రమానికి ముందు తెలుగుపాటల కోయిల భూదేవి, లోకల్‌బాబు రమణ బృందంచే దేశక్తిగీతాలాపన ఉంటుందన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని నిరసన ప్రదర్శన

సైఫాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని సోమ వారం జర్నలిస్టులు గళం విప్పారు. సుప్రీంకోర్టు తీ ర్పు ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ళ స్థలాలు డిమాండ్ చేస్తూ 'డిమాండ్ డే'ను పాటించారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట, రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ (సమాచార భవన్) ఎదుట అనేక మంది జర్నలిస్టులు నిరసన ప్రదర్శన నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి.బవసపున్నయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడున్నర దశాబ్దాలుగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు ఇవ్వలేదని, హైదరాబాద్‌తోపాటు పలు నగరా లు, పట్టణాలలో జర్నలిస్టులు హౌసింగ్ సొసైటిలు ఏర్పాటు చేసుకున్న వాటి ద్వారా కూడా ఇళ్ళ స్థలాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. జర్నలి స్టులకు సంబంధించిన కేసు సుప్రీంకోర్టులో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు ఇవ్వకుండా సంవత్సరాలుగా జాప్యం చేసిందని ఇటీవల సుప్రీంకోర్టు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వవచ్చునని తీర్పు ఇచ్చిందని ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, హైదరా బాద్‌తోసహా అన్ని జిల్లాల్లో డబల్ బెడ్‌రూంలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఫెడరేషన్ జాతీయ నాయకు డు పి.ఆనందం, నగర నాయకులు చంద్రశేఖర్, నిరంజన్, యాదగిరి, నాగవాణి, రఘు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు సమాచార శాఖ డైరెక్టర్ రాజమౌళి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు విన తి పత్రాలను అందజేశారు.

రేషన్ బియ్యంతో..

సన్న బియ్యం

ఆకర్షణీయమైన ప్యాక్‌లతో వినియోగదారులకు వల

రేషన్ బియ్యాన్ని పాలిష్‌చేసి మిక్స్‌చేస్తున్న వ్యాపారులు

కల్తీచేసిన బియ్యం అధిక ధరలకు అమ్మకాలు

పట్టించుకోని సంబంధిత అధికారులు

హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త: మెరిసేవన్నీ బంగారం కావు.. అలాగే రంగురంగుల ఆకర్షనీయమైన సంచుల్లో ఉన్నబియ్యం నాణ్యమైనదనుకంఉటే పొరపాటే.. వినియోగదారుల అమాయక త్వాన్ని ఆసరాగా తీసుకుని కొందరు వ్యాపారులు ఆకట్టుకునే బ్యాగుల్లో నాసిరకం బియ్యాన్ని నింపి విక్రయిస్తున్నారు. గ్రేటర్‌లో కొందరు బియ్యం వ్యాపారుల మాయాజాలానికి ఇదో నిదర్శనం. దూర ప్రాంతాల నుంచి బియ్యాన్ని దిగుమతి చేసుకోవాలంటే ఒకవైపు అధిక ధర, మరోవైపు రవాణా చార్జీలు ఎక్కువవుతోందని భావించిన అక్రమార్కులు.. రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి శివారు జిల్లాల్లోని మిల్లుల్లో వాటిని పాలిష్ చేసి ప్రముఖ కంపెనీల పేరిట నంబర్‌వన్ ముద్రతో ప్యాక్ చేసి వినియోగదారులకు అంటగడుతున్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నగరంలోని వనస్థలిపురంకు చెందిన ప్రైవేట్ ఉద్యోగి రాజేష్ రైతుబజార్ సమీపంలోని ఓ బియ్యం దుకాణంలో రూ.1250 వెచ్చించి కర్నూలు నెంబర్ బియ్యం బస్తాను కొనుగోలు చేశాడు. అధిక రేటు వెచ్చించి కొన్న బియ్యాన్ని ఇంటికి వెళ్లి వండితే మెతుకులన్నీ బొద్దుగా కనిపించడం, నోటికి రుచి అందకపోవడంతో నాసీరకం బియ్యాన్ని తనకు అంటగట్టాడని గ్రహించాడు. మరుసటి రోజు ఉదయం వ్యాపారి దగ్గరికి బియ్యాన్ని తీసుకెళ్లి వాపస్ తీసుకోమని చెప్పగా నిరాకరించాడు. చేసేదేమీలేక వచ్చినదారినే వెనుదిరిగాడు. కాగా ఉద్యోగి రెండు విధాలుగా నష్టపోయాడు.. రేటు విషయం ఒకటైతే.. నకిలీ విషయంలో మరో విధంగా నష్టపోయాడు. ఇది ఈఒక్క ఉద్యోగికి సంబంధించిన విషయం కాదు. నిత్యం నగర వ్యాప్తంగా వ్యాపారుల చేతుల్లో నష్టపోతున్న వేలాదిమంది ప్రజల విషయం. నెంబర్ వన్ క్వాలిటీ బియ్యం పేరుతో వ్యాపారులు ప్రజలను మోసపుచ్చుతున్నారు. వేలాది రూపాయలు వెచ్చించి కొన్న ఫలితం లేకుండా పోతుండటంతో విక్రయదారులు నష్టపోతున్నారు. నంబర్‌వన్ క్వాలిటీ పేరుతో నకిలీ బియ్యాన్ని ప్రజలకు అంటగడుతూ వ్యాపారులూ,డీలర్లు,ఏజెంట్‌లు లక్షలు సొమ్ముచేసుకుంటున్నారు. రాష్ట్రంలో అత్యంత నాణ్యతతో బియ్యాన్ని తయారు చేసే కంపెనీలు పలు బ్రాండెడ్ ముద్రలు వేసి మార్కెట్‌లో విక్రయిస్తున్న విషయం అందిరికీ తెలిసిందే. అయితే ఆకంపెనీల బ్రాండెడ్‌ను కొందరు వ్యాపారులు వాడుకొని ఆదే పోలికతో కూడిన బస్తాలను తయారు చేయించి అందులో నాసీరకం బియ్యం నింపి ప్రజలను మోసపుచ్చుతున్నారు.

బ్రాండెడ్ బస్తాల్లో నాసీరకం మిక్సింగ్.. నగరంలో నాణ్యమైన ఖాళీ బస్తాలను ఒక్కొక్కటి రూ.15 నుండి రూ.20 చొప్పున కొనుగోలు చేసి వాటిపై బ్రాండెడ్ కంపెనీల పేర్లు ముద్రిస్తున్నారు. ఇలాంటి బస్తాల్లో నాసిరకం బియ్యం నింపి 25కిలోల బస్తా రూ.1200 నుండి రూ.1500, 50కిలోల బస్తాను రూ.2500 నుండి రూ.3000 వరకు విక్రయిస్తున్నారు. బస్తాలపై బ్రాండెడ్ కంపెనీల పేర్లు ముద్రించి ఉండటం వల్ల బియ్యాన్ని పరిశీలించకుండానే వినియోగదారులు కొనుగోలు చేసి దారుణంగా మోసపోతున్నారు. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఏకంగా రైస్‌మిల్లులోనే ఈ తరహా బస్తాల మార్పిడి జరుగుతున్నట్లు సమాచారం. మార్కెట్‌లో దొరికే సాధారణ బియ్యాన్నే దట్టంగా పాలిష్ చేసి నెంబర్‌వన్ అనే ముద్రవున్న బస్తాల్లో నింపి విక్రయిస్తున్నారు. ఫలితంగా దళారులు రూ.400నుండి 500 వరకు కమీషన్ రూపంలో దండుకుంటున్నారు. అంటే ఆ బస్తాలోని సగం బియ్యం కల్తీవే అన్నమాట. కాగా నాలుగైదు బ్రాండెడ్ కంపెనీలున్న వాటన్నింటిలో సాధారణ బియ్యాన్ని నింపడం వల్ల నాణ్యమైన బియ్యాన్ని వినియోగదారుడు గుర్తించలేకపోతున్నారు. అంతేకాకుండా ఈదళారులు రేషన్‌బియ్యం అధిక రేటుకు కొనగోలు చేసి రీసైక్లింగ్ చేస్తున్నారు.

యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

పట్టించుకోని టౌన్‌ప్లానింగ్ అధికారులు

అనుమతులు ఒకలా.. నిర్మాణం మరోలా..

నాలాను కబ్జా చేసిన మరో అక్రమార్కుడు

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 10 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా వారిపై చర్యలు తీసుకోవడంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు మండిపడుతున్నారు. తాజాగా జీడిమెట్ల డివిజన్ పరిధి గణేష్‌నగర్ హౌసింగ్ సొసైటీలో ఓ వ్యక్తి నాలాను ఆనుకొని ఉన్న సుమారు 40గజాల స్థలంలో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నారు. ఈ విషయంపై స్థానికులు టౌన్‌ప్లానింగ్ అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా కుత్బుల్లాపూర్ నుంచి సుచిత్రకు వెళ్లే రహదారికి పక్కనే ఉన్న జీన్స్ ఫ్యాక్టరీ వద్ద ఓ బహుళ అంతస్తుల నిర్మాణదారుడు నిబంధనలకు విరుద్ధంగా అపార్ట్‌మెంట్ పార్కింగ్ స్థలంలో 6 కమర్షియల్ షెటర్ల నిర్మాణం చేపట్టాడు. పార్కింగ్‌కు ఇబ్బందులు ఎదురవుతాయని అపార్ట్‌మెంట్ వాసులు టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసినా కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

మామూళ్ళ మత్తులో టౌన్‌ప్లానింగ్ విభాగం.. అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు వారితోనే కుమ్మక్కై భూ కబ్జాలకు, అక్రమ నిర్మాణాలకు వంత పాడుతున్నారని స్థానికుల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆరోపణలు నిజం చేసే విధంగా జీడిమెట్ల డివిజన్ గణేష్ హౌసింగ్ సొసైటీలో నాలాను కబ్జా చేస్తూ సుమారు 40 గజాల్లో నిర్మాణాలు, అపార్ట్‌మెంట పార్కింగ్‌కై కేటాయించిన 6గజాల స్థలంలో 6 షెటర్ల నిర్మాణం చేపడుతున్నా టౌన్‌ప్లానింగ్ విభాగం, అధికారులు పట్టించుకోకపోవడమే నిదర్శనమంటున్నారు స్థానికులు. అంతేకాకుండా అక్రమార్కులకు అధికారులతో పాటు ప్రజా ప్రతినిధుల అండదండలు కూడా లేకపోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. టౌన్‌ప్లానింగ్ అధికారులకు పదే పదే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా నోటీసులతో కాలాయాపన చేస్తున్నారే తప్పా చర్యలు తీసుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నోటీలు ఇచ్చి చర్యలు తీసుకుంటాం
డిప్యూటీ టౌన్‌ప్లానింగ్ అధికారి సాంబయ్య.

జీడిమెట్ల డివిజన్ గణేష్ హౌసింగ్ సొసైటీ, జీన్స్ ఫ్యాక్టరీ సమీపంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారనే విషయం మా దృష్టికి రాలేదు. ఆరోపణలు వస్తున్న స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారో లేదో అనే విషయంపై పరిశీలిస్తాం. అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని మా దృష్టికి వస్తే ఖచ్చితంగా నోటీలసులు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకుంటాం.

నాటక రచయితలకు రసరంజని ఉచిత శిక్షణా శిబిరం

తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్

నాంపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త : నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సహకారంతో ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసరంజని ఆధ్వర్యంలో 'నాటకం వ్రాయడం ఎలా?' శీర్షికన 5రోజులపాటు ఉచిత శిక్షణా శిబిరాన్ని ఈ నెల 27 గురువారం నుండి 31 సోమవారం వరకు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ పేర్కొన్నారు. రచయితల అభ్యర్థన మేరకు దరఖాస్తుల స్వీకరణకు ఆఖరు తేదీని ఈ నెల 15 శనివారం పొడిగించినట్లు భట్టురమేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన నాటకరంగంపై ఆసక్తిగల 21-35 మధ్య వయస్కులైన ఇంటర్మీ డియట్ వరకు చదివిన యువ రచయితల కొరకు నిర్వహించే పూర్తిగా ఉచితమైన ఈ శిబిరంలో పాల్గొనే వారికి వసతి, భోజన సౌకర్యాన్నీ ఉచితంగా రసరంజని కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

యోగాతో మానసిక ఆరోగ్యం

ప్రొగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్
జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్

యోగా గురువులను సత్కరిస్తున్న హిప్నో పద్మా కమలాకర్

ధర్నాచౌక్, అక్టోబర్ 10, ప్రభాతవార్త: యోగాతో మానసిక ఆరోగ్యం బాగుంటుందని ప్రొగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. సోమవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇందిరాపార్కులోలో మానసిక సమస్యలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేసించి ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని అన్నారు. బాహ్య పరిశుభ్రతతో పాటు మనసులోని క్లేశాలను తొలగించుకుని మనోశుభ్రతను పాలించాలని సూచించారు. యోగా అనేది మనసుకు వ్యాక్యూమ్ క్లీనర్ లాంటిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యోగా గురువలైన బొబ్బిలి సరోజిని, బి.రామారావులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్ణ, గీత, ధనలక్ష్మి, హిత, అడ్వకేట్ రాజేంద్రకుమార్, ప్రకాష్ సింగ్, వెంకటేశ్వరరావు, ఇందిరాపార్కు యోగా సెంటర్ సాధకులు పాల్గొన్నారు.

దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే 'దళితబంధు' పథకం

చిక్కడపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త: దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే 'దళితబంధు' పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లో అరుంధతినగర్ బస్తీకి చెందిన సరస్వతికి 'దళితబంధు' కింద మంజూరైన వాహనాన్ని అందించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువనేత ముఠాజయసింహా, మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్, గాంధీనగర్ టిఆర్ఎస్అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్, నేతలు ముఠానరేశ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, గుండు జగదీశ్, రవిశంకర్‌గుప్త, హనుమంతు, శ్రీకాంత్, బబిఎన్.రమేశ్‌కుమార్, రేణుక, బాలామణి, పద్మ, కుమారి, రత్నయ్య, రాజ్‌కుమార్ తదితరులుపాల్గొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దళితబంధు పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తోందని.. లబ్దిదారులు సంతోషంగా ఉన్నారని అన్నారు.

తొలి హోంమంత్రి నాయినికి ఘన నివాళి

నివాళులు అర్పిస్తున్న వి.శ్రీనివాస్‌రెడ్డి, సరస్వతి

చిక్కడపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త: పీడిత ప్రజల కోసం అమర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి, తెలంగాణ తొలి హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డిఅని టిఆర్ఎస్ రాష్ట్రనేత, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ పూర్వ సభ్యుడు వి.శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం గాంధీనగర్ డివిజన్‌లోని సబర్మతినగర్‌లో టిఆర్ఎస్ నాయకురాలు సరస్వతి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విఎస్ఆర్ పాల్గొన్నారు. సీనియర్ టిఆర్ఎస్ నేతలు గోపి, శివ, మెరుగు శ్రీని వాస్‌యా దవ్, బలామణి తదితరులు పాల్గొ న్నారు.

నాంపల్లి నియోజకవర్గం మహజన్ సోషలిస్ట్ పార్టీ ఇన్‌ఛార్జిగా ఆర్.అర్జున్‌సింగ్ నియామకం

గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 10, ప్రభాతవార్త : నాంపల్లిని యోజకవర్గం మహజన్ సోషలిస్ట్ పార్టీ ఆర్. అ ర్జున్‌సింగ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అర్జు న్‌సింగ్‌ను గోషామహల్ నియోజకవర్గం ఎంఆర్‌పి ఎస్ నాయకులు రవిమాదిగ, ఎస్.కె.శ్రీనివాస్ మా దిగ శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో బ్రహ్మానందం, గోవిందర్‌లాల్, ఎస్‌కె.ప్రేమ్, ఎస్ .కె.జగదీష్‌మాదిగ, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళికి గవర్నర్‌కు ఆహ్వానం

రాష్ట్ర గవర్నర్ డాక్టర్.తమిళిసై సౌందర్ రాజన్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం ట్రస్టీ శశికళ

చార్మినార్, అక్టోబరు 10 ప్రభాతవార్త : రాష్ట్ర గవర్నర్ డాక్టర్.తమిళిసై సౌందర్ రాజన్‌ను సోమవారం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం ట్రస్టీ శశికళతో పాటు మందిరం కమిటి ప్రతినిధులు కలిశారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో ఈ నెల 24వ తేదీన జరగనున్న దీపావళీ మహోత్సవాలలో పాల్గొనాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ డాక్టర్. తమిళిసై సౌందర్ రాజన్‌కు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం ట్రస్టీ శశికళ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మందిరం కమిటి ప్రతినిధులు సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

బస్సు అదుపుతప్పి వెనుకవైపు

ఢీకొట్టడంతో కారులో మంటలు

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 10 ప్రభాతవార్త : విజయవాడనుండి హైదరాబాద్‌కు అర్వపల్లి లక్ష్మినరసింహం తన కుటుంబ సభ్యులతో కలిసి కారు టిఎస్ 07 జిఎక్స్ 5897 వస్తుండగా మార్గమధ్యంలో ఓఆర్ఆర్ పెద్ద అంబర్‌పేట్ పోలీస్‌స్టేషన్ అబ్దుల్లాపూర్‌మెట్ సమీపంలోకి రాగానే తెల్లవారుజామున సమయం సుమారు 3 గంటలకు తన కారు ముందు వెళ్తున్న ఒక గుర్తు తెలియని బస్సు డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేశాడు. దీంతో ఆ సమయంలో అతను గమనించి తన కారును నియంత్రించడానికి ప్రయత్నించాడు, కానీ తన కారు అదుపుతప్పి బస్సు వెనుకవైపున ఢీకొట్టింది. ప్రమాదవశాత్తు కారు ముందు బాగం నుంచి మంటలు వ్యాపించాయి. వెంటనే లక్ష్మి నరసింహం తన కుటుంబ సభ్యులతో కలిసి కారు దిగి దూరంగా వెళ్లిపోయాడు. అతని కారు పూర్తిగా మంటల్లో కాలిపోయింది. ఈ విషయంపై అంబర్‌పేట్ పోలీస్‌స్టేషన్ లక్ష్మి నరసింహం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

ఫలో విజయవాడ బహిరంగసభ కరపత్రాలను విడుదలచేస్తున్న దృశ్యం

సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలి

అక్కన్నపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త : అక్టోబరు 14నుండి18వరకు సిపిఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఈనెల 14న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ జిల్లాలో నిర్వహిస్తున్న భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని సిపిఐ అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ మండలంలోని గౌరవెళ్ళి గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొమ్ముల పరుశరాములు,కొమ్ముల నర్సయ్య,భైరి చినరాజయ్య,కొమ్ము చంద్రయ్య,మజ్జిక ఎర్రరాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజమల్లయ్యకు క్రీడాసామ్రాట్ అవార్డు బహూకరణ

రాజమల్లయ్యకు అవార్డును ప్రదానం చేసిన విన్‌డమ్ చారిటబుల్ ట్రస్ట్

హుస్నాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త : పట్టణానికి చెందిన చిన్నారులను క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్యకు విన్‌డమ్ చారిటబుల్ ట్రస్టు వారు క్రీడా సామ్రాట్‌గా అవార్డును ప్రకటించి వరంగల్‌లోని పోతన విజ్ఞానపీఠంలో అందించారు. ఈ నేపథ్యంలో బతుకమ్మ 2022 అవార్డులతో పాటు సామిత్య, విద్య, కళారంగం, సేవా రంగాలలో కీలక భూమిక పోషించిన మరికొందరికి అవార్డులను అందచేశారు. ఈ కారయక్రమంలో వరంగల్ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్, సినీ హీరోయిన్ గీతషా, హీరో రాజ్‌కాంత్, విస్డం ట్రస్టు చైర్మన్ అనుమాండ్ల నాగరాజులు ఘనంగా వీరిని సత్కరించారు.

క్రీడాకారులు లక్ష్యంవైపు సాగాలి : ఎంపిపి

గెలుపొందిన జట్టుకు నగదు,బహుమతులను అందజేస్తున్న పాండుగౌడ్

మర్కుక్, అక్టోబర్ 10 (ప్రభాతవార్త): దసరా సెలవులను పురస్కరించుకొని మండలంలోని పాములపర్తిలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్టుకు ఎంపిపి పాండుగౌడ్, భేతి మధుసూదన్‌రెడ్డిలు బహుమతులను, నగదు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ క్రీడాకారులు ఉన్నత లక్ష్యంవైపు ముందుకు సాగాలని, వారికి అవసరమయ్యే ఖర్చులను సహకరిస్తామని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, శ్రీనివాస్‌గౌడ్, సుధాకర్, మేకల శ్రీనివాస్, బోయిని లక్ష్మణ్, బాలస్వామి, భానుప్రసాద్‌రెడ్డి, కర్ణాకర్, భాస్కర్, బాలరాజు, బాలకృష్ణ, కిరణ్, ప్రశాంత్, విజయ్, రాజు, రాము, లక్ష్మణ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

యుజిడి పనులను పరిశీలించిన కౌన్సిలర్

యుజిడి పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మికనకయ్య

గజ్వేల్, అక్టోబర్ 10 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో రెండు సంవత్సరాలుగా అన్ని వార్డుల్లో అండర్ డ్రైనేజీ(యుజిడి) పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 3వ వార్డులో జరుగుతున్న పనులను స్థానిక కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మికనకయ్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ కృషి వల్ల 3వ వార్డులో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందని, గతంలో ఎన్నడూ లేనివిధంగా 3వ వార్డు అభివృద్ధి చెందిందన్నారు. యుజిడి పనులను పూర్తికాగానే ప్రతిగల్లీలో సిసిరోడ్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఆయనవెంట యుజిడి ఇన్‌ఛార్జి అంజిరాజు ఉన్నారు.

డెంగ్యూ బాధితుడి ఇంటిని పరిశీలించిన వైద్యబృందం

డెంగ్యూసోకిన బాధితుడి ఇంటిని పరిశీలించిన వైద్యబృందం

హుస్నాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త : పట్టణంలోని పదవవార్డులోని జ్యోతినగర్‌లో నివాసముంటున్నసిర్ర సాయికృష్ణ అనే బాలునికి డెంగ్యూవైరస్ సోకి జ్వరంతో బాధపడుతూ వరంగల్ ఎంజిఎంలో చికిత్స పొందుతున్న సమాచారం మేరకు సోమవారం హుస్నాబాద్ వైద్యసిబ్బంది వారి ఇంటిని సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పరిసరాలను శుభ్రంగ ఉంచుకోవాలని సూచిస్తూ అక్కడ పరిసరాల్లో మొత్తం స్ప్రే చేయించారు. కార్యక్రమంలో కీటకజనితవ్యాధుల నియంత్రణ అధికారి జి రామ్మూర్తి,కౌన్సిలర్ గోవిందు రవి,హెల్త్ సూపర్‌వైజర్ ఉల్లంగుల కనకయ్య,ఏఎన్‌ఎం శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌డీలర్లకు రూ. 30 వేల వేతనం అందించాలి

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దొమ్మాటి రవీందర్

హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 10, ప్రభాతవార్త : రేషన్‌డీలర్లకు రూ. 30 వేల గౌరవవేతనాన్ని ఇవ్వాలని తెలంగాణ రేషన్‌డీలర్ల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దొమ్మాటి రవీందర్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఈ విషయంలో చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని శ్రీరేణుకాఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించి దేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో ఆయా ప్రభుత్వాలు డీలర్లకు గౌరవ వేతనం చెల్లిస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ముందే ఏదైనా ఒక ప్రకటన చేసి తమను ఆదుకోవాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘంం సభ్యులు మాటూరి గోపీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌కు విరాళాల వెల్లువ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : సిఎం కెసిఆర్ ఇటీవల టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్ పేరిట జాతీయ పార్టీగా మార్చడంతో సిద్దిపేట నియోజక వర్గంలో విరాళలు వెల్లువెతున్నాయి. నియోజకవర్గంలోని అయా మండలాలతో పాటు సిద్దిపేట మున్సిపాలిటీలోని వివిధ కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న ఉత్సహంగా ముందుకొచ్చి విరాళాలు అందిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ కంచుకోటగా.. స్వరాష్ట్రం సాధించి నేడు జాతీయ పార్టీగా అవతరించడంతో ఇక్కడి ప్రజలు చేసుకున్న గొప్ప అదృష్టమని ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులు టిఆర్ఎస్‌ను జాతీయ పార్టీగా బిఆర్ఎస్‌గా మార్చడం సిద్దిపేట ప్రజలకు గర్వంగా ఉందన్నారు.

మాల సంఘం ఆధ్వర్యంలో..

సిద్దిపేట పట్టణ అంబేద్కర్ మాల కుల సంఘం కౌన్సిలర్ల సాకి బాల్‌లక్ష్మీఆనంద్, గ్యాదరి రవి, సంఘం అధ్యక్షుడు తండ భూమయ్య, గ్యాదరి మహంకాళి ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేట పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సులకు రూ.51 వేలు విరాళంగా అందించారు. కార్యక్రమంలో మాల సంఘం నాయకులు గ్యాదరి కనకమల్లయ్య, బత్తుల శ్రీనివాస్, గ్యాదరి రాజ మల్లయ్య, గ్యాదరి మల్లేశం, దాసరి శ్రీనివాస్, బురక బాల నర్సయ్య, దువ్వల నాగయ్య, గుజ్జరి రాందాస్, గ్యాదరి బాలమల్లు, రామస్వామి, గ్యాదరి భూమ లింగం, గ్యాదరి వాసు, జక్కుల రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రంగదాంపల్లిలో...

సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 3వ వార్డ కౌన్సిలర్ వంగ రేణుకతిరుమల్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి విరాళంగా రూ. 111111 విరాళంగా పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డికి అందించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుల వంగ నాగిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ఐలయ్యయాదవ్, దబ్బెట శ్రీనివాస్, కనకయ్య, దుర్గారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, భానుచందర్, అంజిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాంరెడ్డి, యాదగిరి, లింగం, యాదగిరి, మహేందర్, లింగం, బాలమల్లు, పాల సత్తయ్య, అంజనితనయ, మాస్, నరేందర్, కిషన్, సింగారం శ్రీను, నాగరాజు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌కు విరాళం అందిస్తున్న మాల సంఘం నాయకులు

గజ్వేల్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్న జశ్వంత్‌రెడ్డి

గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

-టిపిసిసి నాయకుడు జశ్వంత్‌రెడ్డి

గజ్వేల్, అక్టోబర్ 10 (ప్రభాతవార్త): రాహుల్‌గాంధీ చేపడుతున్న జోడో యాత్రకు సంఘీభావంగా టిపిసిసి నాయకులు మాదాడి జశ్వంత్‌రెడ్డి గత మూడురోజుల నుండి గజ్వేల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో భాగంగా నాచారం నుండి గజ్వేల్ పట్టణానికి చేరుకున్నారు. అనంతరం ప్రజ్ఞాపూర్ నుండి క్యాసారం గ్రామానికి పాదయాత్రగా వెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాల మీదుగా రాహుల్‌గాంధీ పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీ ఆధరణ మరింత పెరిగిందన్నారు. రాహుల్‌గాంధీ చేస్తున్న పాదయాత్రకు సంఘీభావంగా తాను గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాను చేస్తున్న పాదయాత్రకు ప్రజాధరణ బాగుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో ఉందన్నారు. నియోజకవర్గంలో సిఎం కెసిఆర్ చేసింది ఏమీలేదని, కల్లిబొల్లి మాటలతో కాలం గడుపుతున్నారన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. జశ్వంత్‌రెడ్డి పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలకడం విశేషం. ఆయన వెంట జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి.అజ్గర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల రవిగౌడ్‌తో పాటు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మహిళా రక్షణ, చట్టాలపై అవగాహన

హుస్నాబాద్, అక్టోబరు 10, ప్రభాతవవార్త : ఈవ్‌టీజింగ్, ఉమెన్ ట్రాఫికింగ్, బాల్యవివాహాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై దాంతో పాటు ర్యాగింగ్, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, షీటీంల ప్రాముఖ్యతను తెలియచేసేందుకు సోమవారం హుస్నాబాద్ మోడ్‌స్కూల్ ఆవరణలో చిన్నారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఏఎస్ఐ మల్లేష ం ఆధ్వర్యంలోని అవగాహన కల్పించారు. ఆపద సమయంలో 100కు డయల్ చేయలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షీటీం బృందం సభ్యులు రజిత, దుద్యానాయక్, కరుణాకర్, మహేష్, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయాలు మూల మలుపులు

బెజ్జ ంకి, అక్టోబర్ 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని దాచారం గ్రామ శివారులో గల రోడ్డుపై ఉన్న మూల మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. మండలకేంద్రానికి అనుసంధానంగా వీరాపూర్, తోటపల్లి గ్రామాల ప్రజలకు అణువుగా ఉండేందుకు దాచారం శివారు నుంచి సుమారు మూడు కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసిన రోడ్డుకు ఇరువైపుల ఎపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, గడిచిన కాలంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు ఎపుగా పెరిగి వాటి కొమ్మలు రోడ్డును సగానికిపైగా అవహించి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించనంత ప్రమాదకరంగా తయారయ్యాయి. ఈ మార్గం గుండా రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం వందలాది వాహనదారులు తమ అవసరాల నిమిత్తం ప్రయాణిస్తుంటారు. ఈ మార్గం గుండా మూల మలుపుల కారణంగా ప్రమాదాలు జరిగి మృత్యువాత పడడంతో పాటు గాయాలపాలైన సంఘటనలు సైతం లేకపోలేదు. మూల మలుపుల వద్ద ఉన్న పిచ్చి మొక్కలను, కొమ్మలను తొలిగించి మూల మలుపుల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూద్దాం మరి.

ప్రమాదాలకు నిలయంగా ఉన్న మూల మలుపులు

విద్యార్థుల నుంచి విరాళం సేకరిస్తున్న టిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షుడు మహేష్

బిఆర్ఎస్ ఏర్పాటు పట్ల హర్షం

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ ఏర్పాటు చేసిన భారత రాష్ట్ర సమితి పార్టీని స్వాగతిస్తూ సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో టిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో సోమవారం టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. పార్టీ సంక్షేమ ఫండ్ కోసం ఒక విద్యార్థి ఒక రూపాయి విరాళాల సేకరణ ర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్ మాట్లాడుతూ 75 ఏళ్ల గణతంత్ర భారతంలో పాలకులుగా ఏలుతున్న కాంగ్రెస్, బిజెపిలు దేశానికి చేసిన మేలు ఏమీలేదన్నారు. దేశానికి కావాల్సిన వనరులు, వ్యవస్థలు ఉన్నా నీరుగార్చి నిరుద్యోగం పెంచి అకలి రాజ్యంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. భావి భారత పౌరుడిగా భారత్ రాష్ట్ర సమితికి మద్దతు సూచికగా ఒక విద్యార్థి ఒక రూపాయి విరాళం ఇవ్వాలన్నారు. నేటి విద్యార్థి యువత సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు వెన్నంటి నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిఆర్ఎస్‌వి నాయకులు భూక్య బిక్షపతి నాయక్, రెడ్డి యాదగిరి, పయ్యావుల శ్యామ్, మోకిళ్ల శ్రీకాంత్‌రెడ్డి, గిరిపల్లి మహిపాల్‌గౌడ్, బండి శ్రీకాంత్, దొడ్ల అరవింద్‌రెడ్డి, కోడెల నరేష్ యాదవ్, విజయ్, గోవిందారం రవి, గుజ్జ రాజు, రాజశేఖర్‌రెడ్డి, రాములు, శేఖర్, రమేష్, దినేష్, సంపత్, భానుచందర్, తిరుపతి, శ్రావణ్, లింగం, గణేష్, బాలరాజు, సతీష్, రఘు, బిక్షపతి, అనిల్ యాదవ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రజకుల సమస్యల పరిష్కారానికి కృషి : నాగయ్య

దుబ్బాక, అక్టోబర్ 10, ప్రభాతవార్త: రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు కారంకంటి నాగయ్య అన్నారు. దుబ్బాక పట్టణంలోని రజక సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రజక సంఘం అధ్యక్షుడిగా కారంకంటి నాగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వివరించారు. మాజీ అధ్యక్షుడు కారంకంటి చ ంద్రయ్య నూతన అధ్యక్షుడు నాగయ్యతో పాటు కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో రజక సంఘం ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్, కోశాధికారి కారంకంటి పవన్, డైరెక్టర్ కంచర్ల లింగం, ప్రచార కార్యదర్శి కారంకంటి కనకరాజు, కార్యవర్గ సభ్యులు కంచర్ల శివకుమార్, కంచర్ల స్వామి, ఉల్లెంగుల బాలకృష్ణ, కారంకంటి వెంకటేష్, కారంకంటి అంజనేయులు, కంచర్ల మల్లేశం, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రజక సంఘం నూతన కార్యవర్గ దృశ్యం

అనారోగ్యంతో లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ మృతి

బెజ్జంకి, అక్టోబర్ 10, ప్రభాతవార్త : అనారోగ్య కారణంగా మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల బాపురెడ్డి సోమవారం మృతి చెందారు. అయన గత కొంత కాలంగా గుండె నొప్పి, ఇతరత్రా అనారోగ్య సమస్యలతో బాదపడుతుండగా 20 రోజుల నుంచి హైదారాబాద్‌లోని ఓ ప్రైవేటు అసుపత్రిలో చికిత్స అందిస్తుండగా అరోగ్య పరిస్థితి పూర్తిగా క్షీణించడంతో సోమవారం అసుపత్రిలో కన్నుమూశారు. సర్పంచ్ మృతి పట్ల సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మునుగోడు ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్పందిస్తూ ఒక మంచి నాయకుడిని పార్టీ కోల్పోయిందన్నారు. అయన మ ంచి నాయకుడితో పాటు నిస్వార్థపరుడని విచారం వ్యక్తం చేశారు.

సమస్యలను తీర్చే వారే ప్రజల గుండెల్లో నిలిచిపోతారు

ఎమ్మెల్సీ యాదవరెడ్డి

ములుగు, అక్టోబర్ 10 (ప్రభాతవార్త): ఏ ప్రజాప్రతినిధి అయినా అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు, గ్రామాభివృద్ధికి చేసిన పనులే చిరస్థాయిగా నిలిచిపోతాయని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరి యాదవరెడ్డి, వంటిమామిడి ఏఎంసి చైర్మన్ జహంగీర్‌లు అన్నారు. ములుగు మండలకేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ స్వర్గీయ చింతకింది బాలమ్మ 13వ వర్ధంతి సందర్భంగా ములుగులోని బాలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు గ్రామాభివృద్ధికి బాలమ్మ సర్పంచ్‌గా ఉన్నప్పుడు చేసిన ఎన్నో అభివృద్ధి పనులు నేడు మనముందు కనిపిస్తున్నాయన్నారు. భౌతికంగా ఆమె మనమధ్య లేకపోయినా పదవిలో ఉన్నప్పుడు తాను చేసిన అభివృద్ధి పనులు ప్రజల హృదయాల్లో గ్రామంలో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సలీం, టిఆర్ఎస్ రాష్ట్ర యువత విభాగం అధ్యక్షుడు జుబేర్, కెబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, కెఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మురళీధర్‌రెడ్డి, ములుగు ఎస్ఐ రంగకృష్ణ, ఎంపిటిసి సభ్యులు ప్రవీణ్, లింగారెడ్డి, సూరి, శ్రీనివాస్‌గౌడ్, మండల రైతుబంధు అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, కిష్టయ్య, పోచయ్య, అధ్యక్షుడు బాపురెడ్డి, కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నర్సింహ్మారెడ్డి, రోటరీక్లబ్ నాయకులు జగన్, బాలు, మండల టిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు బాబు, తెరాస నాయకులు బాల్‌రెడ్డి, నాగేష్, శ్రీరాములు, చంద్రయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్, కిష్టయ్య, మల్లారెడ్డి, నర్సింగరావు పాల్గొన్నారు.

ములుగులో బాలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ వంటేరి యాదవరెడ్డి

వృద్ధులకు దుప్పట్లు, పండ్ల పంపిణీ

బెజ్జంకి, అక్టోబర్ 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని గాగిళ్లాపూర్ గ్రామంలో గల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఎస్ఐ అవుల తిరుపతి జన్మదినం సందర్భంగా పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం యువజన సంఘం అధ్వర్యంలో ఎస్ఐ జన్మదిన వేడుకలను నిర్వహించారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త : సిద్దిపేట పట్టణ మున్సిపల్ పరిధిలోని 4వవార్డు చైతన్యపురి కాలనీకిచెందిన కొమురవెల్లి శ్రీనివాస్ (45) కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. శ్రీనివాస్‌ది పేద కుటుంబం కావడంతో కాలనీకి చెందిన పలువురు నాయకులు మానవతా ధృక్పథంతో స్పందించి మృతుడి కుటుంబానికి సోమవారం రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. పేద బాధిత కుటుంబాన్ని అదుకోవడానికి మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లి అర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని వార్డు కౌన్సిలర్ కొండం కవితసంపత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు బొమ్మల యాదగిరి, జైపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మర్కుక్, అక్టోబర్ 10 (ప్రభాతవార్త): మండల కేంద్రానికి చెందిన మస్కూరి నర్సయ్య కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ వారి కుటుంబాన్ని సోమవారం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. వారితో పాటు నాయకులు రాకం స్వామి, గోపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు కిషోర్, సుధాకర్, శ్రీను తదితరులు ఉన్నారు.

సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం : కౌన్సిలర్

గజ్వేల్, అక్టోబర్ 10 (ప్రభాతవార్త): సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. చిలుక లక్ష్మి అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా ఎక్కువ మొత్తంలో డబ్బులు ఖర్చు కావడంతో సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది. దీంతో సిఎం సహాయనిధి నుండి రూ.30వేల చెక్కు మంజూరు కాగా ఆ చెక్కును కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ సోమవారం వారి కుటుంబానికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎన్నో పేద కుటుంబాలను ఆదుకున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అత్యధికంగా సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ. 4 వేలు అందజేత

ములుగు, అక్టోబర్ 10 (ప్రభాతవార్త): మండల పరిధిలోని తునికి బొల్లారం గ్రామంలో ఇటీవల చాల కిష్టయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మండల వైస్ ఎంపిపి వీరన్నగారి దేవేందర్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా కిష్టయ్య కుటుంబసభ్యులకు రూ.4వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామిలను నెరవెర్చరా?

చిన్నశంకరంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి 78వ రోజుకు చేరింది. తహసీల్దార్ కార్యాలయం ముందు గంటపాటు నిరసన వ్యక్తం చేస్తూ కార్యాలయం సిబ్బందిని బయటకు రాకుండా అడ్డుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడు గడ్డం మైపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చి హామీ మెరకు పే-స్కేల్ జీవో విడుదల చేయడంతో పాటు 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అదేవిధంగా అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల సమస్యలపై ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదని అన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పద్మ,జీవన్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్ల పంపిణీ

కొల్చారం, అక్టోబర్ 10 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో సోమవారం ఆసరా లబ్ధిదారులకు పెన్షన్‌ల నగదును సర్పంచి ఉమా రాజాగౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి ఉమా రాజాగౌడ్ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు టీఆర్ఎస్ ప్రభుత్వం 57 ఏళ్లు నిండిన వారందరికీ పెన్షన్‌లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి నింగోళ్ల చెన్నయ్య, గ్రామ కార్యదర్శి అంజయ్య, కారోబార్ వడ్ల ప్రభాకర్, బాలయ్య, డాక్టర్ లక్ష్మణ్‌రావు, మురళీ పంతులు, సత్తయ్య, ఏగోండ, దుర్గయ్య, శాఖయ్య, బాలయ్య, ఒడ్డె వెంకటేశం, కిష్టయ్య, గడ్డం సత్తయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రోడ్డుపై మొక్కలు నాటి..

సిఐటియు, ఎస్ఎఫ్ఐ

వారోత్సవ ర్యాలీని నిర్వహిస్తున్న దృశ్యం

చౌటకూరులో తపాలా వారోత్సవాలు

చౌటకూరు, అక్టోబరు 10, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చైటకూరులో సోమవారం జాతీయ తపాలా వారోత్సవాలను నిర్వహించారు. గ్రామంలో తపాలా అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పంచాయితీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తపాలా శాఖ అందిస్తున్న వివిధ పథకాలపూఐ అవగాహన కల్పించారు. ప్రజలు తపాలా వారు అందిస్తున్న సేవింగ్ పొదుపు ఖాతా, రికరింగ్ డిపాజిట్, సుకన్య సమృద్ధి అకౌంట్, టైం డిపాజిట్, గ్రామీణ తపాల జీవిత భీమా, ఇండియా పోస్టేపేమెంట్ బ్యాంక్, ఆధార్ చైల్డ్ ఎన్రోల్మెంట్, అప్డేషన్ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ పోస్టల్ సూపరింటిడెంట్ వి హనుమంతు, హెడ్పోస్టు మాస్టర్ కృష్ణారెడ్డి, ఇన్స్పెక్టర్ రాహుల్, పోస్టర్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ అధికారి రాజేశ్వర్శర్మ,డివిజనల్ అధికారి జిఏ నరేష్, మెయిల్ ఓవర్సర్స్ శ్రీనివాస్, శంకర్, స్థానిక బిపిఎం చక్రవర్తి, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్, గ్రామీణ తపాలీ సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన సామాజిక కార్యకర్త

బిజెపిలో చేరిన ఓంకార్‌ను అభినందిస్తున్న దృశ్యం

న్యాల్‌కల్, అక్టోబరు 10, ప్రభాతవార్త: హిందూ సంఘటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ జిల్లా బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చిన మండలంలోని వడ్డి గ్రామానికి చెందిన ఓంకార్ యాదవ్ సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. మెదక్ జిల్లా నియోజకవర్గమైన నర్సాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఓంకార్ తన అనుచరులైన వంద మందితో పార్టీలో చేరారు. నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమణి మురళియాదవ్ బిజెపిలో చేరుతున్న సందర్భంగా మురళి యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన యువకులు ఓంకార్‌తో కలిసి పార్టీలో చేరారు. బిజెపిలో చేరిన ఓంకార్‌ను మండల బిజెపి నాయకులు మల్లేశ్, రాము, ప్రభాకర్‌చారి, నర్సింలు, శ్రీకాంత్, వివ, రవి, రాజు,సంజు, నర్సింహా యాదవ్‌లు అభినందించారు.

హత్నూర పూర్వవిద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

సంగారెడ్డి, అక్టోబర్ 10, ప్రభాతవార్త: హత్నూర మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా సమావేశమై తమ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి పాఠశాల ఉపాధ్యాయు లను కార్యాక్రమానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఒకరినొకరు పలకరించుకొని, అందరి యోగక్షేమాలు తెలుసుకునే వీలుకలుగుతుందని, ఇలాంటి సమ్మేళనాలు నిర్వహించడం హర్షనీయమని అప్పటి ఉపాధ్యాయులు బి కిష్టయ్య, బుచ్చిరెడ్డి, అంజయ్య, వీరప్పలు విద్యార్థుల కృషిని కొనియాడారు.

ఘనంగా నవగ్రహాల ప్రతిష్ట 5వ వార్షికోత్సవం

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న పడకంటి రేఖా వెంకటేశంగుప్త కటుంబ సభ్యులు

నర్సాపూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త: పట్టణంలోని బస్టాండ్ హను మాన్ ఆలయంలో సోమవారం నవగ్రహాల ప్రతిష్ట 5వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవాన్ని ఆలయ నిర్మాణదాత పడ కంటి రేఖా వెంకటేశంగుప్త కటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పూజారి హరిప్రసాద్‌శర్మ వేద మంత్రాల మధ్య గణపతి పూజ, పుణ్యావాచనం, దేవాతాహ్వానం, హోమం, మూలమంత్ర హవనం, కలశ పూజా, పూర్ణాహుతి, తదితరు పూజలను నిర్వహించారు. అంతేగాక మహి ళలు లలితా సహస్రా పారాయణం చేయడం జరిగింది. అనంతరం మధ్యా హ్నం అన్నదానంలో పాల్గొన్నారు. రాత్రి భజన కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు కుమ్మరి సంజీవ్, కుమ్మరి జ్ఞానే శ్వర్, శంకరయ్య, సంగప్ప, సదానందం, గోపాల్, గొల్ల సత్తయ్యయాదవ్, శేషగౌడ్, నవీన్‌గుప్త, నర్సింహులు, హన్మంతు, రేగన్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మానసిక వికలాంగుల దినోత్సవం

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 10, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆదివారం ప్రపంచ మానసిక వికలాంగుల ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల ప్రకారం, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంత్‌రావు సంగారెడ్డిలోని సబిత మానిసిక వికలాంగుల ప్రతభావంతుల పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి హన్మం త్‌రావు మాట్లాడుతూ పాఠశాలలోని చిన్నారులకు అర్థమయ్యేలా చదివించాలన్నారు. విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి హన్మంత్‌రావు

నిమ్జ్‌కు కేటాయించిన భూమి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశాలు

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 10, ప్రభాతవార్త: వెమ్ టెక్నాలజీస్ (నిమ్జ్) కు కేటాయించిన భూమికి సంబంధించి సమస్యలను వేగవంతంగ పరిష్కరించాలని, అందుకు ఆయా అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డితో కలిసి టిఎస్ఐఐసి, పరిశ్రమలు, విద్యుత్, మిషన్ భగీరథ, ల్యాండ్ సర్వే అధికారులు, జహీరాబాద్ ఆర్డిఓ, డిఎస్పీ లతో వెమన టెక్నాలజీస్ కు కేటాయించిన భూమి, మిగిలిన భూసేకరణ, రీ రూటింగ్ ఫైనలైజేషన్, ఎలక్ట్రిక్ లైన్స్ ఎస్టిమేషన్, నైపుణ్యఅభివృద్ధి శిక్షణ కేంద్రం ప్రారంభం, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిమ్జ్ వెమ్ టెక్నాలజీస్ సంస్థకు కేటాయించిన భూమికి సంబంధించి ఆయా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటుకు కావాల్సిన ల్యాండ్, విద్యుత్ లైన్స్, విద్యుత్ సబ్ స్టేషన్ రీ లొకేషన్, తదితరులకు వెంటనే ఎస్టిమేషన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ ఎస్ఈ మాధవరెడ్డికి ఆదేశించారు. మిగిలిన భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా బర్దిపూర్, చీలెపల్లి భూమికి సంబంధించి అవార్డ్స్ పాస్ చేయాలని ఆర్డీవోకు సూచించారు. వేమ్ టెక్నాలజీస్‌లో

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రమణి కుమార్, అదనపు కలెక్టర్లు, హాజరైన సంబంధిత అధికారులు

భూమి కోల్పోయిన కుటుంబాల నిరుద్యోగ యువతకు నైపుణ్య అభివృద్ధి శిక్షణకై వెమ్ టెక్నాలజీస్ (నిమ్జ్) నైపుణ్య శిక్షణ కేంద్రంలో శిక్షణ నిచ్చి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఆయా కుటుంబాలలోని నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమీక్షలో అనదపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, పరిశ్రమలు, పంచాయతీ శాఖల అధికారులు, జహీరాబాద్ డిఎస్పీ, రెవెన్యూ డివిజనల్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్ష సజావుగా నిర్వహించాలి

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 10, ప్రభాతవార్త: ఈ నెల 16న నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షలు జిల్లాలో సజావుగా ప్రశాంతంగా జరిగేలా అందరూ సమన్వయంతో పనిచేయాని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన జిల్లా ఎస్పీ రమణ కుమార్ తో కలిసి గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, ఏర్పట్లుపై సంబంధిత అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైజన్ అధికారులు, అసిస్టెంట్ లైజన్ ఆఫీసర్స్‌లతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 16న నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షలు ఎలాంటి పొరపాట్లు జరగకుండా సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లాలో 8,654 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. 26 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సంగారెడ్డి, సదాశివపేట, పటాన్‌చెరు, రామచంద్రాపురం లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలలో 24 మంది అభ్యర్థులు, 48 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాయుటకు వీలుగా రూములను గుర్తించి ఫర్నీచర్, లైట్స్, ఫ్యాన్స్ మంచినీటీ సౌకర్యం వంటివి ఏర్పాటు చేయాలని, ప్రతి గదికి సిసి కెమెరాలు అమర్చి, మానిటరింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా చూసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్‌లకు ఆదేశించారు. పరీక్ష ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందన్నారు. పరీక్ష నిర్వహించు రోజున పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, జిరాక్స్ కేంద్రాలను, ఇంటర్నెట్ కేంద్రాలను మూసివేయించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రతి కేంద్రం వద్ద ప్రాథమిక

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్లు, డిఆర్ఓ

చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, నిరంతరాయంగా విద్యుత్ ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకునేలా బస్సులు నడపాలని ఆర్‌టిసి వారికి సూచించారు. పరీక్షా కేంద్రంలోని ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు అనుమతించడం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. వికలాంగ అభ్యర్థుల కోసం పరీక్షా కేంద్రాలలో ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల నిర్వహన అత్యంత జాగ్రత్తగా, బాధ్యతగా చేయాలని, అజాగ్రత్త, అలక్ష్యం పనికిరాదని, చీఫ్ సూపరింటెండెంట్‌లు అందరి సమన్వయంతో పరీషక్షల నిర్వహణ విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష పూర్తయ్యే వరక ఎవరిని బయటకు పంపరాదని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైజన్ అధికారులు, అసిస్టెంట్ లైజన్ ఆఫీసర్స్, డిఆర్ఓ రాధికరమణి, డిఈఓ రెవెన్యూ డివిజన్ అధికారి, తాహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చిన అధికారులు... ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చిన సమావేశం

రామాయంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త : రామాయంపేట మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సోమవారం ఎంపిపి బిక్షపతి అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ కార్యా లయ సమావేశమందిరంలో నిర్వహించిన సమావే శానికి ఎక్సైజ్ శాఖ, ఆర్ అండ్ బి, సాంఘీక సంక్షేమ శాఖ మినహా అన్ని శాఖల అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరై నివేదిక సమర్పిం చారు. ఈ సందర్భంగా ప్రగతి ధర్మారం వైద్యాధి కారి డాక్టర్ ఎలిజబెత్‌రాణి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు చేయించుకోవాలని ఆమె సూచించారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఏ ఒక్క ఆసుపత్రికి కూడా సరైన అనుమతులు లేవని, కేవలం నాలుగు ఆసుపత్రులకు ఒక్క అను మతితో పూర్తి వైద్యం అందిస్తున్నారని ఆమె అన్నారు. తొనిగండ్ల సర్పంచ్ రాణమ్మ మాట్లా డుతూ తమ గ్రామంలోని పాఠశాలలో హెడ్మాస్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. మిషన్ భగీరథ ఏఈ పద్మావతి మాట్లాడుతూ అక్కన్నపేట పరిధి లోని మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద జరుగుతున్న అక్రమ బ్లాస్టింగ్‌లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వసభ్య సమావేశంలో తహశీల్దార్ మా ట్లాడుతూ రామాయంపేట మండల కేంద్రంలో జరుగుతున్న అక్రమ బియ్యం రవాణాపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మన్నన్ తెలిపారు. సమావేశంలో అందరూ ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి బిక్షపతి, ఖాళీకుర్చీలతో మండల సభ

బిజెపి సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

మున్సిపల్ చైర్మన్, బిజెపి నేత మురళీయాదవ్

మాట్లాడుతున్న మురళీయాదవ్

నర్సాపూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త: నర్సాపూర్‌లో ఆదివారం నిర్వ హించిన బిజెపి భారీ బహిరంగ సభ విజవంతం కావడంతో టిఆర్ఎస్ నాయకుల్లో భయం పట్టుకుందని మున్సిపల్ చైర్మన్, బిజెపి నాయకులు మురళీయాదవ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, ఈ నెల 9న బిజెపిలో చేరిక సందర్భంగా ఏర్పాటు చేసిన బిజెపి భారీ బహిరంగ సభకు ప్రజలను రానివ్వకుండా బిఆర్ఎస్ నా యకులు ఎన్ని అడ్డంకుల సృష్టించినా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి అనుకున్న దానికంటే ఎక్కువ మంది హాజరై సభను విజయవంతం చేశారని అన్నారు. బిజెపి సభను విజయవంతం చేసినందుకుగాను ప్రజలకు, సహకరించిన బిజెపి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్‌లు బుచ్చెష్‌యాదవ్, గోడ రాజేందర్, నాయకులు బాల్‌రెడ్డి, రమేశ్‌యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి కొత్త శ్రీనివాస్‌గుప్త, సంజీవ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : సిఐ

సంగారెడ్డి, అక్టోబరు 10, ప్రభాతవార్త: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం కల్గుతుందని జహీరాబాద్ సిఐ భూపతి, వైపిఆర్ ఫౌండేషన్ చైర్మన్, సీనియర్ జర్నలిస్టు వై ప్రభాకర్‌లు అన్నారు. ఆదివారం పొట్టిపల్లిలో అంబేద్కర్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో పొట్టిపల్లి ప్రీమియం లీగ్ క్రికెట్‌లో పోటీ పడిన క్రీడాకారులకు (విన్నర్, రన్నర్‌లకు) బహుమతులు అందచేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు మొగులయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముల్గి మల్లికా ర్జున్, ఎల్గోయి శివరాజ్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన టిఆర్ఎస్ నాయకులు

-డిసిసి అధ్యక్షులు తిరుపతిరెడ్డి

కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తున్న డిసిసి అధ్యక్షులు తిరుపతిరెడ్డి

పాపన్నపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని, టిఆర్ఎస్ నాయకుల బెదిరింపులకు బయపడేది లేదని డిసిసి అధ్యక్షులు తిరుపతిరెడ్డి, పిసిసి కార్యదర్శి సుప్రభాతరావులు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నార్సింగి, సీతానగర్, బాచారం గ్రామాల పార్టీ నాయకులతో కలిసి పార్టీ జండాను ఆవిష్కరించారు. నార్సింగి, సీతానగరం గ్రామాలకు చెందిన 85మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా తిరుపతిరెడ్డి పార్టీ ఖండువాలు కప్పి పార్టీకి స్వాగతం పలికారు.రానున్న శాసన సభ ఎన్నికల్లో మెదక్‌పై కాంగ్రెస్ జండా ఎగరడం తధ్యమన్నారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు మామిళ్ల ఆంజనేయులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షులు గోవింద్‌నాయక్, నాయకులు సతీష్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

తహసీల్ ముందు విఆర్ఏల ధర్నా

పాపన్నపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పాపన్నపేటలోని తహసీల్దార్ కార్యాలయం ముందు విఆర్ఏలు సోమవారం ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్లను నెరవేర్చే వరకు ఆందోళనను విరమించేది లేదని విఆర్ఏలు హెచ్చరించారు. విఆర్ఏల రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినట్లు విఆర్ఏల సంఘం మండల నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల విఆర్ఏలు పాల్గొన్నారు.

విద్యార్థిని రూతును సన్మానిస్తున్న దృశ్యం

కరాటే బ్లాక్ బెల్ట్ సాధించిన రూతకు సన్మానం

నాగల్‌గిద్ద, అక్టోబరు 10, ప్రభాతవార్త:నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందుకుంటూ కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన మండలంలోని శేరి దామర్‌గిద్ద గ్రామానికి చెందిన రూతు (17)ను సోమవారం ఘనంగా సన్మానించారు. శేరి దామర్‌గిద్ద గ్రామానికి చెందిన నిరుపేదలైన మరియమ్మ, చంద్రకాంత్‌ల తనయ తూప్రాన్ గురుకుల పాఠశాలలో 10లో 9.2 సాధించి మేడ్చెల్ సిఓఇ కళాశాలలో ఇంటర్ విద్యను అందుకుంటూ కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించడం పట్ల గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఎస్ లక్ష్మణ్, సల్మాన్ రాజ్, పాస్టర్ అమృత్, స్వేరో యువజన నాయకులు మోజేష్, సింగర్ శిల్ప, వీణ, డాక్టర్ పాల్, రూతు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

నాగల్‌గిద్ద, అక్టోబరు 10, ప్రభాతవార్త: మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలోని గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపాలిపి మంజుల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 13వ తారీఖు వరకు సంబంధితధ్రువ పత్రాలతో పాఠశాలలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. పిజిటి ఫిజికల్ సైన్స్, పిజిటి సాంఘీక, కెమెస్ట్రీ, జూవాలజీ, బాటనీ, పిఇ టి, టిజిటి పోస్టులకు గాను సంబంధిత సబ్జెక్టులలో పిజి, బిఎడ్‌చేసిన మహిళలు ధరఖాస్తు చేసుకోవాలని మంజుల సూచించారు.

తహసీల్దార్ కార్యాలయం దిగ్బంధం

నిరసన వ్యక్తం చేస్తున్న విఆర్ఏలు

న్యాల్‌కల్, అక్టోబరు 10, ప్రభాతవార్త: 78 రోజులుగా సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న విఆర్ఏలు సోమవారం రెవిన్యూ కార్యాలయాన్ని దిగ్బంధించారు. విఆర్ఏల సంఘం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మండలంలోని ఆయా గ్రామాల విఆర్ఏలు సమ్మె శిబిరానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విఆర్ఏ మండల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విఆర్ఏలు అంజన్న, మధుకర్, ధన్‌రాజ్, శిరోమణి, తిరుమల నరసింహారెడ్డి, మల్లేశ్, సామేల్, మనోహర్, షబ్బీర్, కిష్టన్న,రమేష్, పాండు, తాజుద్దీన్, జమీర్, మోహన్ పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో..

జహీరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త: గత 78 రోజులుగా సమ్మె చేస్తున్న విఆర్ఏలు సోమవారం సమ్మెను ఉధృతం చేశారు. విఆర్ఏ రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయాన్ని దిగ్బంధించారు. కార్యాలయంలోకి వచ్చే గేటకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విఆర్ఏల సంఘం చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ శాసన సభ సమావేశాలు కొనసాగుతున్న తరుణంలో చలో హైద్రాబాద్ కార్యక్రమంలో విఆర్ఏలు పెద్ద సంఖ్యలో చేరుకుని ధర్నా నిర్వహించామని, అందుకు స్పందించిన మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంఘం నాయకులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరిస్తామని హామి చేసి 20 రోజులు గడుస్తున్నా మంత్రి హామీలు అమలు కావడం లేదని వాపోయారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల విఆర్ఏలు పాల్గొన్నారు.

కంగ్టిలో..

కంగ్టి, అక్టోబర్ 10, ప్రభాతవార్త: కంగ్టిలోని తాహసిల్దార్ కార్యాలయాన్ని సోమవారం నాడు వీఆర్ఏలు పికెటింగ్ నిర్వహించి, కార్యాకలాపాలకు ఆటంకం కల్పించారు. ఉదయం 10-11:30 నిమిషాల వరకు కార్యాలయానికి తాళంవేసి, మా సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం కంగ్టి తాహ సిల్దార్ శ్రీనివాస్ వీఆర్ఏలతో మాట్లాడి మీ సమస్యలను ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్తానని, మీ వినతిపత్రంలో ఉన్న డిమాండ్‌లతో కూడిన సమస్యలను పై అధికారులకు తెలుపుతామని ఆయన భరోసానిచ్చారు. వీఆర్‌ల మండల అధ్యక్షుడు ఖుద్దూస్ మాట్లాడుతూ మా వీఆర్ఏలకు అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ఇచ్చినటువంటి హామీలను అమలుపరిచి, మాటలకు కట్టుబడి ఉండాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిప్యూటీ తాహసిల్దార్ జుబేర్ హైమద్, ఆర్ఐ లక్ష్మణ్, జూనియర్ అసిస్టేంట్ జాఫర్, వీఆర్ఏల మండల కార్యదర్శి సూర్యకాంత్, శ్రీను, రవి, కృష్ణ, గణేష్, కిషన్, హనీఫ్, లింగం తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నిజాంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త : మండలంలోని తిప్పనగుల్ల గ్రామానికి చెందిన తొటమీది మల్లయ్య మృతిచెందడంతో మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మృతుని కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగంగౌడ్, నాయకులు మసూద్,నర్సింలు, మల్లేశం, ముత్యాలు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

సంగారెడ్డి, అక్టోబర్ 10, ప్రభాతవార్త: గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలోని శ్రీ ఏకశిల వరసిద్ధి వినాయక దేవాలయంలోని గణనాయకుడిని స్థానిక శాసనసభ్యుడు గూడెం మహిపాల్‌రెడ్డి దర్శిం చుకున్నారు. గూడెం మహిపాల్‌రెడ్డి గతంలో దేవాలయానికి పై కప్పు స్లాబన వేసి ఇస్తానని మాట ఇచ్చాడని, ఇచ్చిన మాట ప్రకారం పని పూర్తిచేయించాడని అన్నారు. ఆదివారం రోజున వినాయకుని దర్శించుకునే క్రమంలో మరల గ్రామస్థులు అడగగానే దేవాలయంలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేస్తా అని హామీ ఇవ్వటం జరిగింది. గోపురం, ధ్వజ స్తంభం, చుట్టూ పక్కల దేవాలయం ఆవరణ కూడా అభివృద్ధి చేసిస్తా అని వాగ్దానం ఇచ్చారు. ఈ సందర్భంగా అడగగానే స్పందించి దేవాలయ అభివృ ద్ధికి సహకరిస్తున్న ఎంఎల్ఎ గూడెం మహిపాల్‌రెడ్డికి గ్రామస్థులు, స్థానిక నాయకులు ధన్యవాదములు తెలిపారు.ఎంపీపీ సద్ది ప్రవీణ, సర్పంచ్ బేకు నీలమ్మ, జెడ్పిటీసీ కుమార్ గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు హుసేన్, మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ గౌడ్, చిమ్ముల గోవర్